## క్లుప్తంగా

### ఎమ్మెల్యే పర్యటన

**అశ్వారావుపేటరూరల్:** మండల పరిధిలోని పలు గ్రామాల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సుడిగాలి పర్యటన చేశారు. శనివారం మండల పరిధిలోని తిరుమలకుంట, రెడ్డిగూడెం, ఉసుర్లగూడెం, మల్లాయిగూడెం, కొర్సగూడెంలో సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే, పలు కుటుంబాలను పరామర్శించారు. పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలు ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆసుపాక గ్రామంలో పలు పార్టీలకు చెందిన వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ సభ్యులు వరలక్ష్మి, నాయకులు బిర్రం వెంకటేశ్వరరావు, మందపాటి రాజమోహన్‌రెడ్డి, ప్రకాష్, వెంకటనరసింహం, లక్ష్మి నరసయ్య, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

### 25 నుంచి సమ్మె చేస్తాం

**ములకలపల్లి:** ఆశా వర్కర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించకపోతే ఈనెల 25వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపడతామని తెలంగాణా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుబ్బా ధనలక్ష్మి అన్నారు. ఈమేరకు శుక్రవారం స్థానిక మంగపేట పీహెచ్‌సీ వైద్యాధికారి సాయికల్యాణ్‌కు డిమాండ్ నోటీస్ అందజేశారు. ధనలక్ష్మి మాట్లాడుతూ.. ఆశాలకు ఉద్యోగభద్రత కల్పించాలని, నెలకు రూ.18వేల వేతనం ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘ మండల నాయకులు కీసరి జయ, నల్లి సుజాత, కొర్రి పద్మ, అన్నవరపు శైలజ, తాటి దుర్గ, కొడిమె ఇందిర పాల్గొన్నారు.

### కార్మికుల నిరసన

**మణుగూరుటౌన్:** మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులతో పాటు వాటర్ ట్యాంకులకు నీటిని సరఫరా చేసే కార్మికులకు ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని శనివారం విధులు బహిష్కరించారు. మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మాట్లాడుతూ.. జీతాలు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావుకు వినతిపత్రాలు అందించినా తన చేతుల్లో ఏమీ లేదని చెబుతున్నారని వాపోయారు. ధర్మరాజు, భాస్కర్, వెంకటేశ్వర్లు, రాఘవులు, రవి, వెంకటరమణ, షఫీ, భరత్, రాజు, శ్రీను తదితరులు నిరసన వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు.

### వారోత్సవాలు

**దమ్మపేట:** మండల కేంద్రంలో సాయుధ పోరాట యోధుల 75వ వారోత్సవాలను సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలో సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకుని సీపీఐ జెండాను ఆవిష్కరించి, అమరుల స్థూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ.. వీరుల పోరాటాల ఫలితంగానే, సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో భూమిలేని నిరుపేదలకు, భూములు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు శివకృష్ణ, ధర్మ, జాన్‌బీ, తుపాకుల శాంతి, నాగమణి, ప్రసాద్ పాల్గొన్నారు.

### త్వరలో బస్సుయాత్ర

**భద్రాచలంటౌన్:** భద్రాచలం నియోజకవర్గంలో బీజేపీ ఆధ్వర్యంలో ఈ నెల చివరి వారంలో నిర్వహించే బస్సు యాత్రను విజయవంతం చేయాలని భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి అన్నారు. భద్రాచలం పట్టణంలోని ఆమె నివాసంలో శనివారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. బస్సు యాత్ర ద్వారా నియోజకవర్గంలో నెలకొన ప్రజాసమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సమావేశంలో నియోజకవర్గ కో కన్వీనర్ బిట్రగుంట క్రాంతి కుమార్, మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు, వెంకన్న, చక్రవర్తి, శ్రీనివాస్, శ్రీహరి, వెంకట సుబ్బారావు, ముక్తేశ్వరరావు, వెంకటేశ్వర్లు, జయరాజు, కేశవ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### జయప్రదం చేయండి

**దుమ్ముగూడెం:** నేడు భద్రాచలంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవ సభను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం సీపీఎం మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాటాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మాజీ డీసీసీ చైర్మన్ యలమంచి రవికుమార్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భద్రాచలం నియోజకవర్గ కో కన్వీనర్ కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

### చట్టబద్ధత కల్పించాలి

**చండ్రుగొండ:** పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బల్లును ఆమోదించి చట్టబద్ధత కల్పించాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ ఏపూరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండలకేంద్రం చండ్రుగొండలో చేపట్టిన రిలేదీక్షల శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. నాయకులు చాపలమడుగు వెంకటేశ్వర్లు, నారపోగు మధు టీడీపీ నాయకులు వారాధి సత్యనారాయణ, దడిగల మల్లేష్ సంఘీభావం తెలిపారు.

# గణనాథుల సందడి షురూ..

- వాడవాడలా ప్రతిష్ఠాపనకు సిద్ధం
- ఈ ఏడాది పెరగనున్న ఉత్సవ మండపాలు
- రేపటి నుంచి గణపతి నవరాత్రి ఉత్సవాలు
- నిబంధనలు పాటించాలని సూచిస్తున్న అధికారులు



భద్రాచలం పట్టణంలో అమ్మకానికి సిద్ధమైన వినాయక విగ్రహాలు



కొత్త డిజైన్లతో రూపొందించిన విగ్రహాలు

సండే స్పెషల్

**భద్రాచలంటౌన్:** గణపతి నవరాత్రోత్సవాలకు వేళ అవుతుండడంతో నాలుగు రోజులు ముందు నుంచే పండుగ వాతావరణం నెలకొంది. ఈ నెల 18 నుంచి గణపతి నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీలను ఏర్పాటు చేసుకుని మండపాలను సిద్ధం చేస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు భజనలు, పూజలతో వినాయక మండపాలు సందడి వాతావరణం నెలకొననుంది. గ్రామాలు, పట్టణాలలోని కాలనీలలో ఇప్పటికే అధికారుల నుంచి అనుమతులు తీసుకున్న ఉత్సవ కమిటీలు మండపాలను అందంగా తీర్చిదిద్దేంకు కసరత్తు మొదలు పెట్టారు.

**ప్రభావం చూపనున్న ఎన్నికలు**

కరోనా నేపథ్యంలో రెండుళ్ల పాటు ఉత్సవాలను నిర్వహించకపోగా గతేడాది నుంచి నవరాత్రి వేడుకలను ప్రజలు నిర్వహిస్తున్నారు. కాగా ఈ ఏడాది ఎన్నికలు ఉండడంతో ప్రస్తుత ఎమ్మెల్యేలతో పాటు ప్రతిపక్ష ఆశావహులు వినాయక విగ్రహాల ఏర్పాటుకు యువజన సంఘాలకు, ఉత్సవ కమిటీలకు భారీగా చందాలు ఇస్తున్నారు. దీంతో భారీగా గణనాథులు కొలువు తీరనున్నారు. పట్టణాలలో కాలనీలలో కొందరు ప్రధాన సెంటర్లలో ఫ్లెక్సిలను ఏర్పాటు చేసి రాజకీయ నాయకులను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.

**పుంజుకున్న అమ్మకాలు**

వినాయక చవితి దగ్గర పడుతుండడంతో విక్రయాలు కూడా పుంజుకున్నాయి. రాజస్థాన్ నుంచి వచ్చిన కొందరు కళాకారులు తయారు చేసిన తీరొక్క రూపాలు, వివిధ డిజైన్లు, సైజ్‌ల్లోన గణపతుల విగ్రహాల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఆంధ్ర రాష్ట్రానికి భద్రాచలం సరిహద్దున ఉండడంతో ఆయా గ్రామాల ప్రజలు ముందుగా వచ్చి విగ్రహాలకు అడ్వాన్స్‌లు ఇస్తున్నారు. దీంతో విగ్రహాల బుకింగ్ జోరుగా సాగుతోంది.

**పెరిగిన ధరలు..**

వినాయ విగ్రహాల ధరలు కిందటేడుకంటే ఈ ఏడాది 15 నుంచి 20 శాతం పెరిగాయి. ఒక్కో ఫీట్ రూ.100 నుంచి 500 వరకు వ్యాపారులు పెంచి విక్రయాలు సాగిస్తున్నారు. గతేడు చిన్న విగ్రహాలు రూ.100కు దొరకగా, ఈ సారి వాటి ధర 150 వరకు పెరిగింది. మూడు అడుగుల ఎత్తు విగ్రహాల ధరలు 2,500 నుంచి 3,500 వరకు పెరిగింది. ఆరడుగులు ఆపై ఎత్తున విగ్రహాల ధరలు రూ.20 వేల కన్నా తక్కువకు దొరకడం లేదు. ముడి సరుకు ధరలు పెరగడం వల్లనే విగ్రహాల ధరలను పెరిగినట్లు తయారీదారులు చెబుతున్నారు.

**నిబంధనలు తప్పనిసరి**

గణపతి నవరాత్రుల ఉత్సవాల మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలి. అన్ని ఉత్సవ మండపాల నిర్వాహకులు ఈ మార్గదర్శకాలను తప్పకుండా పాటించాల్సి ఉంటుంది. నింధనలు పాటించనివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు ఇప్పటికే కమిటీలతో సమావేశం ఏర్పాటు చేసి చెప్పారు. నిబంధనలివే..

1. మండలపాల ఏర్పాటుకు కమిటీవారు ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. అలాగే ముందుగా పంచాయితీరాజ్, అగ్నిమాపక, విద్యుత్ శాఖల నుంచి తీసుకున్న పత్రాలతో పాటు పూర్తి వివరాలను దరఖాస్తుతో పాటు జత చేయాలి.
2. మండపాల వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలి. ఇరుకు వీధుల్ల, రద్దీ ప్రాంతాలు, మూలమలుపలలో వినాయక మండపాలు ఏర్పాటు చేయకూడదు.
3. ఊరేగింపులు నిర్వహించే క్రమంలో పోలీసుల నుంచి ముందస్తుగా అనుమతి తీసుకోవాలి.
4. మండపాల వద్ద పెద్ద శబ్దాలు చేసే లౌడ్‌స్పీకర్లు, డీజేలు పెట్టి శబ్ద కాలుష్యానికి పాల్పడకూడదు. సాధారణ శబ్దాలతో ఉన్న స్పీకర్లను సైతం రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు బంద్ చేయాలి.
5. మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలి.
6. విగ్రహాల ఊరేగింపు సమయంలో ఇతర కులాలు, మతాలకు వ్యతిరేకంగా ఎలాంటి నినాదాలు, ప్రసంగాలు, ప్రకటనలు చేయకూడదు.
7. ఉత్సవ మండపాల వద్ద, అలాగే వినాయక విగ్రహాల ఊరేగింపు సమయంలో బాణా సంచాను కాల్చకూడదు.
8. వినాయక మండపాల వద్ద అనుచిత ప్రదర్శనలు నిర్వహించకూడదు.
9. ఊరేగింపు సమయాలలో కర్రలు, ఆయుధాలు ఉపయోగించకూడదు.

**ఐదేళ్లుగా ఇదే వృత్తి..**



ఐదేళ్ళ క్రితం భద్రాచలం వచ్చా. అప్పటి నుంచి ఇక్కడే ఉంటూ విగ్రహాలు తయారు చేస్తున్నా. గతంలో కంటే ఈ ఏడాది కొత్త రకాల డిజైన్లతో విగ్రహాలను తయారు చేశాం. ప్రజల నుంచి మంచి స్పందన వస్తుంటే సంతోషంగా ఉంది.

– రోషన్, కళాకారుడు, రాజస్థాన్

**రేట్లు పెంచక తప్పలేదు**



వినాయక విగ్రహాల తయారీకి వాడే ముడిసరుకుల ధరలు భాగా పెరిగిపోవడంతో ధరలు పెంచక తప్పలేదు. రూ.10 లక్షల వరకు పెట్టుబడి పెట్టా. అమ్మకాలు చూస్తుంటే లాభం రాకపోయిన్నా నష్టం పెట్టుబడి వస్తుందని నమ్మకం ఉంది.

– రాఘవులు, వ్యాపారి

## ఓటరు అవగాహన కార్యక్రమం



విద్యార్థులకు ఓటింగ్ యంత్రం పనితీరును వివరిస్తున్న శిక్షకులు

**దమ్మపేట:** విద్యార్థులకు ఓటరు నమోదు, ఓటింగ్ సరళిపై అవగాహన కార్యక్రమాన్ని ఎంపీడీఓ, తహసీల్దార్‌ల ఆదేశాల మేరకు మండల విద్యాశాఖ అధికారిని కీసర లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం మండలంలోని అంకంపాలెం గ్రామంలోని బాలికల గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో విద్యార్థులకు ఓటింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ... 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాల్సిన అవశ్యకత, నమోదు చేసుకునే విధానానన్ని సమగ్రంగా వివరించారు. ఓటు హక్కును వినియోగించుకునే తీరును, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రము ద్వారా ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ డేవిడ్, విద్యాశాఖ నోడల్ అధికారి జగపతి, శిక్షకులు ప్రసాద్, సత్యనారాయణ, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

**మణుగూరురూరల్:** పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కేసీఆర్ పల్లె ప్రగతి బాట ముమ్మరంగా కొనసాగుతోంది. కార్యక్రమంలో భాగంగా శనివారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివాజీనగర్, విఠల్‌రావునగర్ తదితర ప్రాంతాల్లో సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ.. ప్రభుత్వ పథకాలను వివరించారు. కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటి చైర్మన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రభుత్వం నుండి కోట్లాది నిధులను రాబడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, ఆయనను ఎన్నికల్లో ప్రజలు గెలిపించాలని కోరారు. నాయకులు చౌదరి, శ్రీను, గణేష్, రాముడు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీసీ ఆర్థిక చేయూత

**దుమ్ముగూడెం:** ఐటీసీ బంగారు భవిష్యత్ బంధన్ సంస్థ ఆధ్వర్యంలో ఒంటరి మహిళలకు, వితంతు మహిళాలకు ఆర్థిక చేయూత అందజేస్తుందని దీనిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఎంపీపీ రేసు లక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని ఐటీసీ బంగారు భవిష్యత్ బంధన్ సంస్థ తురుబాక బ్రాంచ్ ఆధ్వర్యంలో సీతారాంపురం గ్రామంలో ఒంటరి మహిళలు, వితంతు మహిళలకు, ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు, బంధన్ సంస్థ వారి ఆర్థిక సహాయంతో తురుబాక నర్సాపురం, దంతేనం, రేగుబల్లి, నడికుడి, గ్రామ పంచాయతీలకు చెందిన 26 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.8400 రూపాయలు చొప్పున మొత్తం రూ.2,18,400 విలువగల సామగ్రిని ఎంపీపీ రేసు లక్ష్మి చేతులు మీదుగా మహిళలకు అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఐటీసీ బంగారు భవిష్యత్ బంధన్ సంస్థ చేస్తున్న ఇటువంటి సేవకు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో తూరుబాక బ్రాంచ్ మేనేజర్ నరసింహులు,ఏరియా కోఆర్డినేటర్ ఉత్తమ్ మరజిత్, సర్పంచ్‌లు పూజారి కష్టవేణి, పూజారి మోహనరావు, ఉపసర్పంచ్ జెట్టి రామకష్ణ, బ్రాంచ్ స్టాఫర్స్ అన్వేష్, వీరస్వామి, నాగేంద్రబాబు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు దామెర్ల శ్రీనివాసరావు, మోతుకూరి శ్రీకాంత్, కణితి భద్రయ్య, వందవాసు రామవరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



బూర్గంపాడు: పేద మహిళా వ్యాపారులకు తోపుడు బండ్లు అందిస్తున్న సంస్థ ప్రతినిధులు

**తోపుడు బండ్లు అందజేత**

**బూర్గంపాడు:** ఐటీసీ బంగారు భవిష్యత్(ఎంఎస్‌కే) సహకారంతో బంధన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పేద మహిళా చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను అందజేశారు. బూర్గంపాడులో శనివారం జరిగిన కార్యక్రమంలో 20 మంది పేద మహిళలకు చిరు వ్యాపారులు చేసుకునేందుకు ఉచితంగా తోపుడు బండ్లను అందించారు. బంధన్ సంస్థ ప్రోగ్రామ్ ఆఫీసర్ దీపక్ దాస్ మాట్లాడారు. బంధన్ ప్రతినిధులు ఉత్తమర్జీ, భూక్యా కుమార్, దూలేందర్, ఎస్‌కె అబ్దుల్ అలీ, సందీప్, రాజులు పాల్గొన్నారు.

### హుండీ ఆదాయం లెక్కింపు

**అశ్వారావుపేటరూరల్:** మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో గల చిలకలగండి ముత్యాలమ్మతల్లి ఆలయంలో హుండీ ఆదాయమును శనివారం అధికారులు లెక్కించారు. ఈ సంవత్సరం జూలై 8 నుంచి సెప్టెంబరు 16 వరకు భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా, రూ.1,47,638 వచ్చినట్టు దేవాదాయ శాఖ, కొత్తగూడెం ప్రాతీయ పరిశీలకులు బెల్ సింగ్ తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బిర్రం రమాదేవి, ఈఓ సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

### అడ్డుకోవడం సరికాదు

**దుమ్ముగూడెం:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాలలో సీతమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్మాణం పేరుతో గణేష్ నిమజ్జనం అడ్డుకోవడం సరైంది కాదని పర్ణశాల సర్పంచ్ తెల్లం వరలక్ష్మి శనివారం ఒప్రకటనలో అన్నారు. నేటి వరకు పర్ణశాల ఘాట్ వద్ద సీతమ్మ సాగర్ ప్రాజెక్టు పనులు 10 శాతం కూడా జరగనప్పుడు అనేక ప్రాంతాల నుంచి పర్ణశాల గోదావరి ఘాట్‌కు వచ్చే నిమజ్జన గణనాథులను ఎలా ఆపుతారని ప్రశ్నించారు. అధికారులు స్పందించి అనుమతులు మంజూరు చేయాలని కోరారు.

### ఉపాధ్యాయుడికి అభినందన

**దమ్మపేట:** అంకిత భావంతో విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ, పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు వేముల వెంకటేశ్వర్లును కొత్తగూడెంలో యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించి, అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా శనివారం మండలంలోని గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వేముల వెంకటేశ్వర్లును పలువురు అభినందించారు. అభినందనలు తెలిపిన వారిలో స్థానిక జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ సోయం ప్రసాద్, ఎంఈఓ కీసర లక్ష్మి, జారే ఆదినారాయణ, సర్పంచ్ సుశీల, ఉప సర్పంచ్ జూపల్లి ఉపేంద్రబాబు, కాసాని నాగప్రసాద్ తదితరులు ఉన్నారు.

### సభకు తరలిరండి

**చర్ల:** హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో 17న జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభకు వేలాదిగా తరలిరావాలని సీపీఎం రాష్ట్ర సమితి సభ్యుడు కల్లూరి వెంకటేశ్వరావు పిలుపునిచ్చారు. శనివారం చర్లలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరులకు జోహార్లర్పించేందుకు పల్లెలు, పట్టణాల నుంచి జనం పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి



ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మహిళా నాయకులు

**భద్రాచలం:** పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లును ప్రవేశపెట్టాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో నియోజకవర్గ పోటీ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావ్, మండల అధ్యక్షుడు అరికెల తిరుపతిరావులు మాట్లాడారు. కార్యక్రమాలలో మండల ఉపాధ్యక్షులు రత్నం రమాకాంత్, నాయకులు చింతాటి చిట్టిబాబు, ఎండి.నవాబ్, నర్ర రాము, బంబోతుల రాజీవ్, రత్నం రజినీకాంత్, మదారి, భూక్యా శ్వేత, ఎండి.మైథిలి బేబీ, యూత్ డివిజన్ నాయకులు మల్లెల లోకేష్, గాడి విజయ్, ఆకుల వెంకట్, మాచినేని భాను, చింతాడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**మణుగూరురూరల్:** పార్లమెంట్ సమావేశాల్లో బీసిలకు, మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో శనివారం మణుగూరు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ సురక్షాబస్టాండ్, తెలంగాణ చౌరస్తా, సినిమాహాల్ సెంటర్ మీదుగా అంబేడ్కర్ సెంటర్‌కు చేరుకుంది. అక్కడ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకురాళ్లు మాట్లాడారు. కార్యక్రమంలో మణుగూరు ఎంపీపీ కారం విజయకుమారి, కరకగూడెం ఎంపీపీ రేగా కాళిక, అశ్వాపురం జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, బూర్గంపాడు జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, బీఆర్ఎస్ మహిళా విభాగం నాయకురాళ్లు చంద్రకళ, రమాదేవి, సుధ, మండల,పట్టణ అధ్యక్షులు ముత్యంబాబు, అడపా అప్పారావు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ‘ఇంద్ర ధనుష్’

**మణుగూరురూరల్:** మండల పరిధిలోని పలు గ్రామాలు, లంకమల్లారం గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో వైద్యశిబిరాలను నిర్వహించారు. ఇంద్రధనుష్ కార్యక్రమంలో భాగంగా పలువురికి టీకాలు వేశారు. ఆయా శిబిరాల్లో పిహెచ్‌సీ వైద్యాధికారి శివకుమార్, డాక్టర్ అనూషలు ఆయా ప్రజలకు పాఠశాల విద్యార్థినులకు వైద్యపరీక్షలు చేసి నివారణ మందులను పంపిణీ చేశారు. పలువురు జ్వరపీడితుల రక్తనమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శివకుమార్ మాట్లాడుతూ.. పలు ఆరోగ్య సూచనలు చేశారు. అనంతరం నీటి నిల్వ ప్రాంతాల్లో యాంటీలార్వా చేశారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ వెంకటేశ్వరరావు, వైద్యసిబ్బంది రాంప్రసాద్,రాధ, వెంకటలక్ష్మి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కరకగూడెం:** మండల ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి సీహెచ్ కుమారస్వామి ఆధ్వర్యంలో శనివారం మండలంలోని రేగళ్ల పంచాయతీ పరిధిలోని మాదన్నగూడెం గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన వైద్యశిబిరంలో సుమారు 50 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో ఎంఎన్ఓ శ్రీనివాసరావు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం

**మణుగూరురూరల్:** మున్సిపాలిటీ పరిధిలోని విఠల్‌రావునగర్ ప్రాంతానికి చెందిన పులి దుర్గాప్రసాద్ ఇటీవలే మరణించారు. మృతునిది వారిది నిరుపేద కుటుంబం కావడంతో భార్య, పిల్లలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా.. పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సూచన మేరకు రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 50కేజీల బియ్యం, రూ.5వేల ఆర్థిక సహాయాన్ని బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ కోఆర్డినేటర్ బుద్దరాజు నవీన్‌బాబు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వల్లభనేని రమణ, రఘు, ఉమ, రాజీవ్, సూర్యం, సత్తిబాబు, శ్రీకాంత్, సాయి, గుంటక ప్రవీణ్, డేగల సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పుస్తకాలు వితరణ



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న డాక్టర్ ప్రసాద్

**చండ్రుగొండ:** మండలకేంద్రం చండ్రుగొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పుస్తకాలను ఎన్ఆర్ఐ (అమెరికా) అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ సీఏ ప్రసాద్ అందించారు. రూ.40వేలు విలువ చేసే 826 పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ బాధ్యులు డాక్టర్ ప్రసాద్ మాట్లాడారు. అనంతరం పాఠశాలలో ప్రత్యేకంగా గ్రంథాలయం కోసం నిర్మించిన గదిని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఉండేటి ఆనంద్‌కుమార్, పాఠశాల కోఆప్షన్ సభ్యులు కే సుధాకర్, యండీ షబ్బీర్, ఉపాధ్యాయురాలు మంజుశ్రీ పాల్గొన్నారు.

### పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

**భద్రాచలంఅర్బన్:** ఏరియా హాస్పిటల్ శానిటేషన్, పేషెంట్ కేర్, కాంట్రాక్ట్ కార్మికులు, సెక్యూరిటీ గార్డ్స్ పెండింగ్ వేతనాలు సమస్యపై హాస్పటల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్ఎంఓకు శనివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ హాస్పటల్ వర్కర్లకు నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని, లేదంటే 21వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కోకన్వీనర్ మర్లపాటి రేణుక, నాయకులు ఎస్.నాగరాజు, గుడిపల్లి లక్ష్మీకాంత్, పారెల్లి సంతోష్ కుమార్, హాస్పటల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు రమాదేవి, ఎషంట్ కేర్ వర్కర్స్, సెక్యూరిటీ గార్డ్స్, కాంట్రాక్ట్ కార్మికలు, వెంకటరమణ, కుమారి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

### వైద్యశిబిరాలు నిర్వహించాలి

**భద్రాచలంటౌన్:** భద్రాచలం ఏజన్సీలో సీజనల్ వ్యాధుల నివారణకు వైద్య అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ అన్నారు. పట్టణంలోని పార్టీ డివిజన్ కార్యాలయంలో శనివారం జరిగిన డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏజెన్సీలోని ప్రజలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు సోకి తీవ్ర ఇబ్బందులు పడుతు ప్రాణ భయంతో ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. పేద ప్రజలు వ్యాధుల భారినపడి ఆస్తులు అమ్ముకుని వైద్యం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పాడిందని ఆరోపించారు. దోమల మందు పిచికారి చేసి దోమతెరలు పంపిణీ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా నాయకురాలు కెచ్చల కల్పన, వీరభద్రం, శాంతి, సుజాత, శివ తదితరులు పాల్గొన్నారు.

## నాయీ బ్రాహ్మణులను ఆదుకోవాలి

**చండ్రుగొండ:** మండలకేంద్రం చండ్రుగొండలో ప్రపంచ బార్బర్స్ డేను శనివారం నాయిబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానసెంటర్‌లోని స్థూపం వద్ద జెండావిష్కరించారు. ధన్వంతరిస్వామికి పూజలు చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రాచకొండ నాగేశ్వరరావు, దడిగల మల్లేష్, సోమనపల్లి వెంకటేశ్వర్లు, కడియాల పుల్లయ్య, కుదురుపాక వెంకటేశ్వర్లు, కె.రమేష్, శివ, పవన్, ప్రభు పాల్గొన్నారు.

**బూర్గంపాడు:** అన్నింటా వెనుకబడిన నాయీ బ్రాహ్మణులను గృహలక్ష్మి పథకానికి ఎంపిక చేయాలని నాయీ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు కోరారు. శనివారం ప్రపంచ క్షౌ రవృత్తిదారుల దినోత్సవం సందర్భంగా వారు సారపాక సెంటర్‌లో జెండాను ఆవిష్కరించారు. అనంతరం బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్‌ను కలసి గృహలక్ష్మి పథకంలో పేద నాయీ బ్రాహ్మణులందరికీ ఇళ్లు మంజూరు చేయించాలని కోరారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు ఉప్పెర్ల సీతారాములు, ప్రధాన కార్యదర్శి ఎం నర్సింహారావు, ఉపాధ్యక్షులు నంద్యాల ఏడుకొండలు, కార్యదర్శి వల్లోజు శ్రీనివాస్, దడిగల నాగేశ్వరరావు, ఉప్పెర్ల అన్నారావు, రమణయ్య, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

**మణుగూరురూరల్:** ప్రపంచ నాయిబ్రాహ్మణ దినోత్సవ వేడుకలను నాయిబ్రాహ్మణ సంఘం మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత నాయిబ్రాహ్మణులు స్వామి ధన్వంతరి నారాయణ చిత్రపటానికి సంఘ నాయకులు పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం నాయీ బ్రాహ్మణ జెండాను మండల అధ్యక్షులు సిహెచ్ భాస్కర్ ఎగురవేశారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు అభి, నాగేశ్వరరావు, వినోద్, రవి, బాబురావు, సీహెచ్ వెంకటేశ్వర్లు, వి.వెంకటేశ్వర్లు, శ్రీను, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



చండ్రుగొండ: జెండావిష్కరణ చేస్తున్న నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు

**అశ్వాపురం:** కుల వృత్తిదారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని, దరఖాస్తు చేసుకున్న కుల వృత్తిదారులందరికీ లక్ష రూపాయలు ఆర్థిక సహాయం తక్షణమే అందజేయాలని నాయి బ్రాహ్మణుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరసవల్లి వెంకటేశ్వరరావు అన్నారు. ప్రపంచ నాయి బ్రాహ్మణుల దినోత్సవం సందర్భంగా అశ్వాపురంలో జెండా ఆవిష్కరించారు. స్వామి ధన్వంతరి నారాయణ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి రాచకొండ శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శి తాటిపాముల అయిలయ్య, లింగంపల్లి నాగేశ్వరరావు, యాసాని వెంకటరమణ, అద్దంకి పాపారావు, వెంకటప్పయ్య, లక్ష్మణరావు, శ్రీనివాసరావు, సురేష్, పుల్లారావు పాల్గొన్నారు